క్లుప్తంగా

రెవెన్యూ సదస్సులు

ఎలిగేడు: లాలపల్లి, నర్సాపూర్ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను బుధవారం అధికారులు నిర్వహించారు. నర్సాపూర్‌లో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని భూభారతిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. లాలపల్లి 36, నర్సాపూర్లో 28 దరఖాస్తులను సమర్పించారు. తహసీల్దార్ బషీరోద్దీన్, ఆర్ఐ జయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

జూలపల్లి: పెద్దాపూర్‌లోని ఆదర్శ విద్యాలయంలో 2025–26 సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ షాదుల్ చెప్పారు. ఎంపీసీ 40 సీట్లు, ఎంఈసీ 40, సీఈసీలో 40, బైపీసీలో 40 సీట్లు ఉన్నట్లు, ఈనెల 20 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

పెద్దపల్లిరూరల్: క్రీడా నైపుణ్యాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బి.రమేశ్‌గౌడ్ కోరారు. పెద్దపల్లి ట్రినిటి ప్రైమరీ స్కూల్‌లో నిర్వహిస్తున్న కబడ్డీ శిబిరాన్ని బుధవారం సందర్శించారు. షఫియుద్దీన్, తాండ్ర శంకర్, పీఈటీ సంజీవ్, భాస్కర్ ఉన్నారు.

పశుగ్రాసం, పామాయిల్ తోట దగ్ధం

ముత్తారం: పారుపల్లి మానేరు వాగు పరివాహక పంట పొలాల్లో బుధవారం పశుగ్రాసం, పామాయిల్ తోట దగ్ధమైంది. మానేరు పరివాహక ప్రాంతంలో విద్యుదాఘాతమైందా లేదా ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టరా అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వేల్పుల రవికి చెందిన ఎకరం, చల్ల సదిది మూడు ఎకరాలతోపాటు మరికొందరి రైతులకు చెందిన మొత్తం 10 ఎకరాల పశుగ్రాసం కాలిందని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న రాపెల్లి సురేందర్ పామాయిల్ తోటలోని సుమారు 300 చెట్లు కాలిపోయాయని చెప్పారు.

వరి కోత మిషన్‌లో పడిన కొండచిలువ మృతి

రామగుండం: కార్పొరేషన్ ఒకటో డివిజన్ పాములపేటలో దాసరి నర్సయ్య అనే రైతు బుధవారం తన పంటను వరి కోత మిషన్‌తో కోసే క్రమంలో 15 అడుగుల భారీ కొండచిలువ మిషన్‌లో పడి మృతిచెందగా.. స్థానిక రైతులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.


మృతిచెందిన కొండచిలువ

విద్యుదాఘాతంతో గేదె మృతి

సుల్తానాబాద్‌రూరల్: గట్టెపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు కొల్లూరి రాజయ్యకు చెందిన గేదె బుధవారం విద్యుదాఘాతంతో మృతిచెందింది. మేతకు వెళ్లి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు, దాని విలువ రూ.80వేలుంటుందని బాధితుడు తెలిపారు.



రాకపోకలకు అంతరాయం

మంథని: దుబ్బపల్లి గ్రామంలో భారీ వృక్షం నేలకూలి చికెన్ సెంటర్ ధ్వంసమైంది. చికెన్ సెంటర్ రేకులతోపాటు ఇతర సామగ్రి ధ్వంసమైనట్లు బాధితుడు ఎండీ అంకూస్ వాపోయాడు. ప్రధాన రహదారిపై పడిపోవడంతో దారి వెంట వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: ఇందుర్తి, గుంపుల, గూడెం గ్రామాల్లో బుధవారం పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల మీదుగా కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ వైపు వెళ్లే అనుమతి లేని పలు వాహనాలకు జరిమానా విధించారు.

చిట్‌ఫండ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోండి

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని కమాన్ ప్రాంతంలో గల చిట్‌ఫండ్ నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారని బాధితుడు మర్కు సదయ్య వాపోయాడు. తాను వేసిన రూ.30లక్షలు, రూ.60లక్షల చిట్టీలను తీసుకున్నా ఇప్పటికీ డబ్బులివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని డీసీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బుల కోసం నిలదీస్తే చిట్‌ఫండ్ దివాలా తీసింది.. మావద్ద ప్లాట్లున్నాయి తీసుకోండని అంటున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు. చిట్‌ఫండ్ నిర్వాహకులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

పిల్లలూ.. జర భద్రం..


స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతున్న పిల్లలు

- వేసవి తీవ్రత అధికం
- బావి, చెరువుల్లోకి ఈతకు వెళ్లొద్దు
- స్విమ్మింగ్ పూల్స్ సురక్షితం

యైటింక్లయిన్‌కాలనీ: వేసవి కాలం వచ్చిందంటే పాఠశాలలకు సెలవులే. విద్యార్థులు సంబరంగా ఆనందంతో గంతులేస్తారు. ఇప్పటికే ఇంటర్, 10వతరగతి పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యాయి. గతనెల 24 నుంచి 1–9 తరగతుల విద్యర్థులకు సెలవులు ప్రకటించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు. పిల్లలు ఏం చేస్తున్నారు. ఎటు వెళ్తున్నారో గమనిస్తూ ఉండాలి. ముఖ్యంగా స్నేహితులతో కలిసి చెరువులు, కుంటలు, వాగులు, బావుల్లో ఈత కొడుతుంటారు. ప్రమాదవశాత్తు చాలామంది మునిగి మృత్యువాత పడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. లోతు తెలియకుండా దూకి సరదాగా ఈత కొడుతుంటారు. వారి పట్ల అప్రమత్తంగా ఉండకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

స్విమ్మింగ్ పూల్ సురక్షితం



పట్టణ, నగర ప్రాంతాల్లో ఎక్కువగా స్విమ్మింగ్ పూల్ కొలనులుంటాయి. పిల్లలకు ఇవి సురక్షితంగా ఉంటాయి. అక్కడ కోచ్ ఉండడంతోపాటు నీరు తక్కువగా ఉంటుంది. కోచ్ గమనించడం పాటు శిక్షణ ఇస్తారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సీఈఆర్ క్లబ్ ఆవరణలో స్విమ్మింగ్ పూల్ సింగరేణి యజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. – సురేశ్, ఆర్జీ–2 ఏరియా సింగరేణి స్విమ్మింగ్ కోచ్

గమనించాలి



వేసవి కాలంలో ఎండ తీవ్రంగా ఉంది. పిల్లలను ఈత కోసం బావులు, చెరువుల్లోకి పంపించడం సురక్షితం కాదు. ఈత కొలనుల్లో ఈత నేర్పించడం సురక్షితం. చిన్న పిల్లలు బైక్ డ్రైవింగ్ చేయకుండా చూడాలి. తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలి.
– ఎన్.ప్రసాద్‌రావు, గోదావరిఖని టూటౌన్ సీఐ


రామగుండం: పట్టణంలోని పెద్ద చెరువు సమీపంలో అబాది రామగుండం రహదారిలో ఉన్న భీమయ్యకాలనీ మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. స్వల్ప వర్షానికే మురుగు నీరు తిరిగి ఇంట్లోకి వస్తోంది. పెద్ద చెరువు పూర్తిగా ఎన్టీపీసీ బూడిదతో నిండిపోయి అందులోని నీరు తిరిగి వస్తుండడంతో ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

వాసవీ మాత జయంతి


సుల్తానాబాద్: కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు

సుల్తానాబాద్: వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం వాసవీ మాత జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు హోమం జరిపారు. గణేశ పూజతో ప్రారంభమై హోమం, కుంకుమ పూజలు, అమ్మవారికి క్షీరాభిషేకం, ఓడి బియ్యం, అమ్మవారి పల్లకి సేవ వేడుకలు నిర్వహించారు. అన్నదానం చేశారు. వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్, మహిళా అధ్యక్షురాలు బాదం వాణి, నగునూరి అశోక్‌కుమార్, మాదురి ప్రసాద్, అయితు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా పెద్దపల్లిలోని జెండాకూడలి వద్ద బుధవారం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఆంజనేయులు, వినయ్, శ్రీకాంత్, సాయిశివ, రాజ్‌కుమార్, సాయి వర్మ, రాజు, రవి, పైడ నరేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

మంథని: మంథనిలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళ స్నానం, అమ్మవారి అలంకరణ,, అభిషేకాలు, లలితా పారాయణం, వాసవి జీవిత చరిత్ర విశిష్టత, భజనతోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నలమాస ప్రభాకర్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, పాలకవర్గ సభ్యులు తదితరులున్నారు.

ధర్మారం: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో బుధవారం వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా.. వేద పండితుడు శ్రీనివాస్ సమక్షంలో పూజా కార్యక్రమం అంగరంగ వైభవోపేతంగా జరిగింది. మల్యాల శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, గుంత సతీశ్, కొల్లూరి కిషోర్, ఎలగందుల అశోక్, వంశీ, బీరెల్లి రామ్మోహన్, చేన్న భూమయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: ఆర్యవైశ్యుల కుల దేవత శ్రీవాసవీ మాత జయంతి వేడుకలను బుధవారం శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, సాయంత్రం లలితా పారాయణం చేశారు. భక్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని చిలుకలయ్య దేవాలయంలో ఎన్టీపీసీ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావికంటి అంజయ్య ఆధ్వర్యంలో వాసవీ మాత జయంతి నిర్వహించారు. వరప్రసాద్, గాదంశెట్టి రాజు, హరీశ్, చంద్రశేఖర్, గొరిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నో హెల్మెట్.. నో ఎంట్రీ


స్టాఫ్‌కాలనీ ప్రధాన గేట్

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం స్టాఫ్‌కాలనీలో నూతనంగా ప్రవేశపెట్టిన నో హెల్మెట్.. నో ఎంట్రీ విధానంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కంపెనీ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం హెల్మెట్ లేకుండా కాలనీలోకి ఎవరినీ అనుమతించడం లేదు. కాలనీ గేట్ వద్ద సెక్యూరిటీ సిబ్బంది వారిని నిలిపివేస్తున్నారు. దీంతో కాలనీకి వచ్చే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలో బాలాజీ మందిర్, శివాలయంతోపాటు ఇండియా మిషన్ పాఠశాల ఉంది. దైవ దర్శనం కోసం పరిసర గ్రామాల నుంచి భక్తులు ఆలయాలకు వస్తుంటారు. గతంలో కూడా కేశోరాం యాజమాన్యం ఇలాంటి నిబంధన విధించింది. అప్పుడు బ్యాంక్, పోస్టాఫీస్, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలు కాలనీ లోపల ఉండటంతో.. వివిధ పనుల నిమిత్తం సంబంధిత కార్యాలయాలకు వచ్చేవారి నుంచి వ్యతిరేకత వచ్చింది. బ్యాంక్, పోస్టాఫీస్‌ను కాలనీ బయటకు మార్చింది. కొద్ది రోజుల అనంతరం హెల్మెట్ నిబంధనను తొలగించింది. కొన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ నిబంధనను నూతన యాజమాన్యం అమలు చేస్తుండటంతో స్థానికులు మళ్లీ ఇబ్బందులు పడుతున్నారు.

కళాశాల అధ్యాపకుల ప్రచారం


కళాశాల కరపత్రాలతో అధ్యాపకులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాలతోపాటు పట్టణంలోని పలు బస్తీల్లో బుధవారం జూనియర్ కళాశాల అధ్యాపకుల బృందం అడ్మిషన్ డ్రైవ్ ప్రోగ్రాం చేపట్టారు. ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాలతో కళాశాల ప్రిన్సిపాల్ చింతల మోహన్ సూచనలతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థుల చిరునామాలు తెలుసుకొని కళాశాల కరపత్రాలతో వారింటికి వెళ్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ జూనియర్ కళాశాలల మధ్య వ్యత్యాసం, అర్హత కలిగిన అధ్యాపకులతో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఆధునికతతో కూడిన ల్యాబ్స్, లైబ్రరీ, అందుబాటులో ఉన్న గ్రూపులు, విద్యార్థుల ఆసక్తిని తెలుసుకొని పలు సూచనలు తదితర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, మార్కండేయ, రాకేశ్, ఉమ, సరళ, శ్రావణి, రాజ్‌కుమార్, తిరుపతి, మురళీమోహన్, స్వరూపరాణి, శ్రీనివాస్, శ్వేత తదితరులున్నారు.

విద్యార్థులకు అభినందనలు



ముత్తారం: జిల్లాలపల్లి, ఖమ్మంపల్లిలో జరుగుతున్న సమ్మర్ క్యాంపు పాఠశాలను బుధవారం మండల ఇన్‌చార్జి ఎంఈవో హరిప్రసాద్ తనిఖీ చేశారు. సమ్మర్ క్యాంపు పాఠశాలలో ఆటలు, ఇంగ్లిషు, గణితం, తెలుగు, చిత్రలేఖనంలో మంచి మెలకవలు పిల్లలు నేర్చుకుంటున్నారని తెలిపారు. ప్రతిభ చాటిన ఆరుగురు విద్యార్థులు శ్రీనిధి, రిచిత, రితిక్, అరుణ్, అభిలాష్, కార్తిక్‌ను ఎంఈవో అభినందించారు. ప్రధానోపాధ్యాయులు కుల్ల రాజేందర్, దుస మల్లయ్య, వలంటీర్ మమత ఉన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం



కాల్వశ్రీరాంపూర్: మొట్లపల్లికి దర్గుం శ్రావణ్ అనే ఆర్మీ జవాన్‌ను బుధవారం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ తులా మనోహర్‌రావు సన్మానించారు. జమ్మూలోని రుక్మట్ ప్రాంతంలో ఆర్మీ జనరల్ డ్యూటీ విధులు నిర్వహిస్తూ ఇటీవల సెలవుపై వచ్చిన శ్రావణ్ తిరిగి విధులకు వెళ్తున్న సందర్భంగా విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.



అపూర్వ సమ్మేళనం

రామగిరి: కల్వచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 1993–94 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కుటుంబాల పరిస్థితులు, యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు. శంకర్, తీగల మల్లేశ్, మంగళారపు రమేశ్, బొంకూరి రాజేశ్, అమరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చండీయాగం

గోదావరిఖని: ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జయదుర్గాదేవి ఆలయంలో చండీహోమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం చేశారు.

శివాలయంలో పూజలు



యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ విశ్వకర్మ శివాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీపోతులూరి వీరబ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఉదయం స్వామివారి మూల విరాట్‌కు ఫలపంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మండపారాధన, హోమం, ప్రత్యేక పూజలు చేశారు. అన్నప్రసాదం నిర్వహించారు.

ఎదుర్కోలు ఉత్సవం

ఎలిగేడు: ముప్పిరితోటలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి ఎదుర్కోలు వైభవంగా నిర్వహించారు. పుణ్యాహవచనం, రుత్విగరణం, రక్షాబంధనం, అశ్వవాహన సేవ వంటి పూజా కార్యక్రమాలు జరిపారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


విద్యార్థులను సన్మానిస్తున్న వెంకటరమణారెడ్డి

రామగిరి: విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి అన్నారు. కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బుధవారం సన్మానించారు. కొట్టె సందీప్, కనకయ్య, శ్రీధర్, శోభన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతపై హర్షం


దుస్తుల తయారీ పరిశీలిస్తున్న డీఈవో మాధవి

ఓదెల: మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదోతరగతిలో వంద శాతం ఉత్తీర్ణతపై జిల్లా విద్యాధికారి మాధవి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమ్మర్ క్యాంపులు, సంప్లిమెంటరీ పరీక్షలకు ముందస్తు చర్యలు, దుస్తుల పంపిణీ, పాఠ్య పుస్తకాల పంపిణీపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంఈవో ఎర్ర రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

సమ్మె విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని: ఈనెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కోరారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులను బానిసలుగా మార్చాలన్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. నాయకులు మాదాసు రాంమ్మూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, పోలాడి శ్రీనివాస్‌రావు, చల్లా రవీందర్‌రెడ్డి, రొడ్డ సంపత్, మోదంపల్లి రాజేశం, సురేందర్, శంకర్, అప్సర్, మురళీకృష్ణ, బొగ్గుల సాయి, నూతి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెతో కేంద్రానికి కనువిప్పు కలగాలి

గోదావరిఖని: కేంద్రానికి కనువిప్పు కలిగేలా ఈనెల 20న సమ్మె జరగాలని విప్లవ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జీడీకే–11 గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. నాయకులు జక్కుల నారాయణ, ఐ.కృష్ణ, తిప్పారపు సారయ్య, సమ్ము రాజయ్య, జి.రాములు, ఏడుకొండలు, నరేశ్, బి.అశోక్, మాతంగి రాయమల్లు, కిరణ్‌కుమార్, కుమారస్వామి, దామోదర్‌రెడ్డి, ఎస్.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి

గోదావరిఖని: తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్జీ–2 ఓసీపీ–3 సీహెచ్‌పీలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టబద్ధత కలిగిన 29 కార్మిక చట్టాలను ఎత్తేయాలని చూస్తోందన్నారు. నాయకులు ఎస్.వెంకన్న ఎ.భూమయ్య, లక్ష్మీనారాయణ, రాజేశ్ పాల్గొన్నారు.

రక్షణ చర్యల అమలులో నిర్లక్ష్యం

గోదావరిఖని: ఉత్పత్తిపై చూపిస్తున్న శ్రద్ధ రక్షణపై చూపించడం లేదని ఐఎన్టీయూసీ ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు బదావత్ శంకర్‌నాయక్ విమర్శించారు. బుధవారం వకీల్‌పల్లి గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. ఉత్పత్తి మోజులో సింగరేణి అధికారులు రక్షణ చర్యలు మర్చిపోతున్నారన్నారు. నాచకోని దశరథంగౌడ్, ఆకుల రాజయ్య, జగదీశ్, రాకం శ్రీకాంత్, సమ్మయ్య, శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, వికాస్, వెంకటేశ్వర్లు, శశి పాల్గొన్నారు.

పాకిస్తానీలను గుర్తించాలి


ధర్మారం: బాణసంచా కాల్చుతున్న బీజేపీ నాయకులు

ధర్మారం: మండలంలోని వివిధ గ్రామాలతోపాటు మసీదుల్లో అక్రమంగా తల దాచుకుంటున్న పాకిస్తానీలు, బంగ్లాదేశ్ రోహింగ్యాలను గుర్తించాలని బీజేపీ నాయకులు బుధవారం తహసీల్దార్ వకీల్‌కు వినతిపత్రం అందించారు. మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను కలిశారు. ఉగ్రవాదులపై భారత్ ఆర్మీ దాడి విజయవంతంగా ముగిసినందుకు స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చారు. మెడవేని శ్రీనివాస్, గాగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, సందనవేని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచివెళ్లాలని, దేశంలో అక్రమంగా ఉన్న పాకిస్తాన్ వాళ్లను గుర్తించేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించాలని బీజేపీ మండల నాయకులు కోరారు. తహసీల్దార్ జ్యోతిని కలిశారు. వినతిపత్రం సమర్పించారు. మేర్గు నరేశ్, బాలసాని మల్లేశం, కన్నం వెంకటేశ్, గండికోట కుమార్, తిప్పని రాజ్‌కుమార్, గోపు రామయ్య, జట్‌పట్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రామగుండం: పోలీసులు, రెవెన్యూ అధికారులు కార్డెన్ సెర్చ్ నిర్వహించి అక్రమ వలసదారులను గుర్తించాలని భారతీయ జనతా పార్టీ శ్రేణులు కోరాయి. బుధవారం అంతర్గాం తహసీల్దార్ తూమ్ రవీందర్‌పటేల్‌కు వినతిపత్రం అందజేసింది. బోడకుంట సుభాష్, బుసిపాక సంతోష్, కొల్లూరి లక్ష్మణ్, ఆలకుంట మల్లేశ్, ఆవుల విజయ్‌పాల్, ఆకుల హరీశ్, మిడివెల్లి అంజి, బొంతు రఘు తదితరులున్నారు.

తోటలో సీసీ కెమెరా


జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన రైతు గ్యాస్ గోదాం వద్ద తన పామాయిల్ చేనుకు రక్షణగా సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. సౌరశక్తితో పని చేస్తూ సెల్‌ఫోన్‌కు అటాచ్ చేసుకోవడంతో చేనులో ఏం జరుగుతుందో వెనువెంటనే సెల్‌ఫోన్‌లో చూసుకునే వీలుంది. పశువులు, గొర్రెలు చేనులో పడి నష్టం చేయకుండా కాపాడుకునే అవకాశముంది. చేనుకు కావలితోపాటు మనిషిని కావలి పెట్టి జీతమిచ్చే పని తప్పింది.